# 7

# విశ్వాసము కోరినట్టు ప్రజల యెడల నడచుకొనుట (2:1-13)

దేవుని యొక్క కుటుంబ సభ్యులు వారు ఎంతగా విశ్వసించుచున్నామని చెప్పుదురో అలాగు తప్పక జీవించాలి. వారి విశ్వాసమునకు మరియు వారి జీవితాలకు మధ్యగల సంబంధాన్ని క్రైస్తవులకు చూపుటకు యాకోబు వారికి ఒక పరీక్షను ఉంచియున్నాడు. ఆయన, ఇద్దరు సందర్శకులు ఆరాధనకు వెళ్ళుచున్నట్టుగా చిత్రించాడు. వారిలో ఒకరు ధనవంతుడు మరియు ఒకరు పేదవాడు. వారిద్దరియెడల ఎలాగు నడుచుకొనిరో గ్రహించాలని యాకోబు తన పాఠకులను కోరుకొనుచున్నాడు. యితరులు మనకు తెలియనప్పటికిని, వారియెడల మనము ప్రవర్తించు విధానము, దేవుని గూర్చి మనము ఏమని నమ్మియున్నామో దానిని సూచిస్తుంది. తండ్రితో మనకున్న సహవాసము నుండి మనము మానవీయ సంబంధ బాంధవ్యాలను వేరుచేయలేము. యోహాను క్లుప్తముగా ఇలా చెప్పుచున్నాడు, "ఎవడైనను నేను దేవుని ప్రేమించుచున్నానని చెప్పి, తన సహోదరుని ద్వేషించినయెడల అతడు అబద్ధికుడగును; తాను చూచిన తన సహోదరుని ప్రేమింపనివాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు" (1 యోహాను 4:20).

### హెచ్చరిక (2:1)

యాకోబు యొక్క పాఠము హెచ్చరికలతో ప్రారంభమగుచున్నది: "నా సహోదరులారా, మహిమాస్వరూపియగు మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన విశ్వాస విషయములో మోమాటముగలవారై యుండకుడి" (2:1). పత్రిక యొక్క అవసరమైన స్వభావమును బట్టి, ఈ వాక్యమును ఒక ఆజ్ఞవలె చదువవలెను. ఫిలిప్పు దీనిని ఇలా తర్జుమా చేయుచున్నాడు, "మన మహిమగల ప్రభువైన యేసునందు ఉన్న విశ్వాసముతో అహంభావమును చేర్చుటకు ఎప్పుడూ ప్రయత్నం చేయకుడి." NEB ఈ విధంగా చదువుతుంది, "నా సహోదరులారా, మహిమలో పాలించు మన ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వసించినట్టుగా, నీవు ఎప్పుడూ అహంభావమును ప్రదర్శింపకు." ఒక బలహీనమైన తర్జుమా అయియున్నప్పటికి, TEV తర్జుమా యాకోబు యొక్క అర్థమునకు దగ్గరగా ఉన్నది: "నా సహోదరులారా! మహిమగల ప్రభువగు, మన ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసులైన మీ జీవితములో, జనుల బాహ్య రూపమునుబట్టి వారి ఎడెల మీ ప్రవర్తన భిన్నముగా ఉండకూడదు."

ఈ వాక్యభాగములోని తరువాత వచనములు ఈ ఆజ్ఞపై చాలా ఎక్కువగా వివరణ ఇచ్చుచున్నవి.

### మాదిరి (2:2-4)

వచనములు 2 నుండి 4 వరకు క్రైస్తవ సమాజములోని ప్రజలను ఆహ్వానించువారికి

ఒక విధమైన నైతిక శాస్త్రము అందించుచున్నది. ఆది క్రైస్తవుల సమాజములకు సందర్శకులు వచ్చారని ఊహించుకొనుట క్షేమకరమైనది. ఆయన ప్రస్తావిస్తున్న నడవడిని బహుశ యాకోబు అనుభవించియుండవచ్చు, అదేమి అంత ఆలోచించవలసిన విషయమేమి కాదు అని యాకోబు అనలేదు. వచ్చిన సందర్శకులు క్రైస్తవులా? కారా? అని యాకోబు చెప్పలేదు. అక్కడ ప్రదర్శించబడిన వైఖరి రెండింటిలోను తప్పుగా ఉంది.

కానీ యాకోబు ధనవంతుని గూర్చి కొంత విషయమును చెప్పుచున్నాడు. అతను ఒక పండితుడు లేదా ఎన్నుకొనబడిన అధికారిగా గుర్తించబడునట్టుగా అతడు ఒక బంగారు ఉంగరమును మరియు ప్రశస్త వస్త్రములను ధరించుకొనియున్నాడు (వచనం 2). అతడు ధనవంతుడేకాక, అధికారము గలవానిగా కూడ కనపడుచున్నాడు.

తప్పుత్రోవన నడిపింపబడిన ఈ సహోదరులు ఏమి ఆలోచిస్తున్నారు? చినిగిన గుడ్డలు వాటిని వేసుకొనిన వాని యొక్క లక్షణమును తెలుపుచుండగా ప్రశస్త వస్త్రములు ధనవంతులకు సూచన అని వారనుకొనుచున్నారా? ఒక మనుష్యుని యొక్క యోగ్యతకు వారి యొక్క ధనమే మార్గదర్శి అని వారు ఆలోచిస్తున్నారా? "కులవ్యవస్థ" యేసుకు అంగీకారమైనదని. ఒకరు ఎలా విశ్వసించగలరు?

మొదటి శతాబ్దపు క్రైస్తవులయెడల మరి కఠినముగా ఉండుటకు ముందు అలాంటి ఆలోచనలలో లేదా పనులలో మనమెప్పుడైనా అపరాధులమైనామా? అని మనలను మనమే ప్రశ్నించుకుందాము. ఆలోచించిన దానికంటే తక్కువ ప్రాధాన్యత గలవారు మన సమాజములలోనికి ప్రవేశించిన యెడల వారి పట్ల మన ప్రతిస్పందన ఎలా ఉంటుంది. మన సమాజములకు వచ్చిన ఏ సందర్శకునినైనా ఎట్లు ఆదరిస్తాము? కొన్ని సంవత్సరాల క్రితం డిక్ మార్కియక్ అనువాడు ఒక ప్రకటన పత్రికలో "How Do You Think We Would Rate?" అను పేరుతో వ్యాస్యాన్ని వ్రాసాడు. ఈ వ్యాసం కొంత ఆశ్చర్యపరిచే సమాచారము మరియు ముగింపులను కలిగియుంది.

> ఒక వ్యక్తి ఒక ఆదివారము రోజు నిజంగా సంఘాలు ఎలా ఉన్నాయో తెలుసుకొనుటకు 18 రకములైన సంఘాలను దర్శించాడు. ఈ కథను కలిగిన ఆ ప్రకటన పత్రిక చెప్పిన ప్రకారం, "నేను ముందు భాగాన దగ్గర కూర్చున్నాను, ఆరాధన తర్వాత నేను మెల్లగా వెనుకకు నడిచాను, మరల నేను ముందుకు వచ్చి వేరే మార్గము గుండా విశ్రాంతి గది దగ్గరకు వచ్చాను. మంచి బట్టలు ధరించాను; చిరునవ్వు నవ్వాను, నన్ను ఒక ప్రత్యేక ప్రాంతము అనగా ఒక సహవాస కూడిక గది, లేదా బోధకుడికి చదివే గది, మొదలగువాటిలో ఎక్కడికో ఒక చోటికి నడిపింపమని ఒక వ్యక్తిని కోరాను. కాఫీ ఇవ్వబడుతుందెమో అని కాఫీ కొరకు వేచివున్నాను. నేను పొందిన ఆహ్వానమును లెక్కించుటకు ఒక కొలతను ఉపయోగించాను."
>
> స్కేలుపై ఆయన పాయింట్లు:
>
> 10 – ఆరాధికుడి నుండి వచ్చిన చిరునవ్వు కొరకు
> 10 – దగ్గరలో కూర్చొనిన ఒకరి నుండి ఒక పలకరింపు కొరకు
> 100 – పేర్లు ఒకరికొకరు చెప్పుకున్నందుకు
> 200 – మరల దర్శించమని వచ్చిన ఆహ్వానము కొరకు
> 1000 – మరొక ఆరాధికునితో పరిచయం కొరకు
> 2000 – సువార్తికుని కలుసుకొనుటకైన ఆహ్వానము కొరకు
>
> అతనేమి కనుగొన్నాడో తెలుసుకొనుటకు మీరు ఆసక్తి కలిగియున్నారా? 18

సంఘాలలో 11 సంఘాలు 100 పాయింట్ల కంటే తక్కువ పాయింట్లను స్కోర్ చేసాయి, 5 సంఘాలు 20 పాయింట్ల కంటే తక్కువ నమోదు చేసాయి. అతని ముగింపు: "వారి సిద్ధాంతము బైబిలును అనుసరించునదై యుండవచ్చు, వారు పాడుట ప్రేరేపించునదై యుండవచ్చు, వారి ప్రసంగము భావోద్వేగమైనదై యుండవచ్చు; కానీ ఒక సందర్శకుడు తాను అక్కడ ఉన్నాను అని తనయెడల అక్కర చూపగల ఒక్కరినైనా చూడలేకపోతే, తాను మరల తిరిగి వచ్చుటకు ఇష్టపడడు,"

మనము నిర్ణయించబడే వంతు అనగా మనకు వచ్చే పాయింట్లు ఎలా ఉంటాయని మీరు అనుకొనుచున్నారు? సందర్శకులు మరలా తిరిగిరావాలనుకునేలా అభినందించేలా కోరుకునేలా చేయుటకు మనలో ప్రతి ఒక్కరు చాలా గట్టిగా ప్రయత్నం చేయాలి అనేది చాలా ముఖ్యమైన విషయం. ఈ ఆదివారము నీకు తెలియని వారిని కలుసుకొనుటకు ఒక ప్రత్యేకమైన ప్రయత్నంచేయి.

పక్షపాతము చూపిన మొదటి శతాబ్దపు క్రైస్తవుల యెడల నిరుత్సాహ పడినట్టు నేడు యాకోబు మన యెడల కూడ నిరుత్సాహపడుచున్నాడా?

పక్షపాతము ప్రదర్శించడమనేది, మన విశ్వాసమును ఆచరణలో పెట్టుటలేదనుటకు ఋజువు. మనము ఎవరి అడుగుజాడలనైతే అనుసరించాలో ఆ యేసు పక్షపాతమును చూపినవాడు కాడు. వారు అనుకొన్నట్టుగా వారు యోగ్యులని యేసు వారికి తెలియజేసినట్ట యితే వారు యేసును అంగీకరించియుండేడివారని నీవు ఆశ్చర్యపడెదవా? యేసు బాహ్య స్వరూపమును బట్టి ఆనందించెడి వాడుకాడు కానీ లోన ఉన్న హృదయమును చూచువాడు. "బోధకుడా, నీవు సత్యవంతుడవై యుండి, దేవుని మార్గము సత్యముగా బోధించుచున్నావనియు, నీవు ఎవనిని లక్ష్యపెట్టవనియు, మోమాటము లేనివాడవనియు ఎరుగుదము" (మత్తయి 22:16) అని పరిసయ్యులు ఆయనను గూర్చి చెప్పినప్పుడు దీనిని గుర్తించారు. అదే విధంగా, యేసు సామాజిక స్థితి యెడలగాని, లేదా ఐశ్వర్యము యెడలగాని, ఆనందించినవాడుకాడు. యేసు ధనవంతుడైన పరిసయ్యుని కంటెను పేద విధవరాలి పట్ల ప్రభావితుడైయ్యాడు. యేసు పాపుల జీవితములలోని బాహ్య విషయాలను తొలగించి వారి జీవితములలోని శక్తిని చూడగలడు. ఎవడునూ ఎప్పుడునూ కలిగియుండలేని దానిని, యేసు సీమోనులోని రాతిని చూసాడు. మోసపూరిత సుంకరియైన మత్తయిలో ఆయన ఒక విశ్వాసపూరితమైన శిష్యుని చూసాడు. బావి వద్ద స్త్రీ, ఏ జీవితమైతే ఆమెను వెలివేయునట్టుగా చేసిందో, అటువంటి ఆమెలో యేసు తన పనికై గొప్ప పంటకు సాధనమును చూసాడు. మనము యేసు అడుగుజాడలను అనుసరించబోవుచున్నట్టయితే మనము ఒక వ్యక్తి గతములో ఏమైయున్నాడు, తాను ఏమవగలడో అనే విషయాలను చూడాలి.

### వివరణ (2:5)

పక్షపాతమనునది తప్పు, ఎందువలననగా ఇది దేవుని యొక్క వైఖరితో పరస్పర విరుద్ధమైనది – ప్రత్యేకముగా పేదవారి యెడల ఆయన వైఖరికి విరుద్ధమైనది (2:5, 6ఎ). ఆయన కాలంలో అది పెద్ద అవసరమైన మరియు ఒత్తిడి గల విషయంగా కనపడుచున్నప్పటికి, యాకోబు నిష్పక్షపాతమైన తన బోధను కేవలం ధనిక మరియు పేదలకు మాత్రమే పరిమితం చేయటంలేదు. వారెవరో తెలియని విధంగా నిర్లక్ష్యము చేయబడిన పేదలు దేవుని హృదయంలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కలిగియున్నారని ఆయన పాఠకులు తప్పనిసరిగా

చూడవలసినవారైయున్నారు. ఈ లోక సంబంధమైన వస్తువులపై ఆధారపడినవాడు కానందున పేదవాడు సువార్తకు గౌరవము కలిగి దానిని స్వీకరించే అవకాశం ఉన్నది. మన తప్పుడు వైఖరి దేవుని ప్రేమించు వారికి ఆయన రాజ్యములో తాము పొందబోవు స్వాస్థ్యమును తెలుసుకొను అవకాశమునుండి దూరపరచును.

వీటన్నింటికి తోడుగా, క్రైస్తవుల యెడల ధనవంతులు ఎలాగు వ్యవహరించారో ఆలోచించుము (2:6బి, 7). యాకోబు నిందనుమోపటం లేదు లేదా ధనవంతులపై నేరారోపణ చేయుటలేదు. ఒకరు ఎలాగు వ్యవహరించాలో అతను వారికి సూచించుచున్నాడు. వారు నేరస్తులుగా ఎంచబడిన మూడు ప్రత్యేకమైన చెడ్డగుణాలను యాకోబు ప్రస్తావిస్తున్నాడు. అవి క్రైస్తవులను స్వలాభము కొరకు ఉపయోగించుకొనుట, వారిని న్యాయసభలకు లాగటం మరియు ఉన్నతమైన యేసు నామమును దూషణపాలు చేయుట. ఈ విషయముల మధ్య, యాకోబు, "లోకమునందు నీవు వారికి ఎందుకు పక్షపాతము చూపుచున్నావు?" అని అడుగుచున్నాడు.

యాకోబు బలవంతముగా తన విషయాన్ని తిరిగి ప్రారంభ స్థానానికి చేర్చుచున్నాడు. అతడు రాజ శాసనమని దేనిని పిలుచుచున్నాడో దానిని తెలుపుచున్నాడు: "నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించుము." యితరుల యెడల మన చర్య మరియు వైఖరి క్రైస్తవ గుణమునకు ప్రాథమిక పరీక్షయని రాజు శాసనమును పైకెత్తి చూపిస్తూ యాకోబు సూచించుచున్నాడు.

"యితరులతో సరిగా ప్రవర్తించు" అనునది చెప్పుటకు చాలా సులభమైనది, కానీ ఆచరణలో పెట్టుటకు ఎంతో కష్టమైనది. అప్పుడప్పుడు యితరులతో సరిగా ప్రవర్తించడంలో అనేక సున్నితమైన విషయాలవలన సమస్యలు ఎదురవుతాయి. మనము బహిరంగంగా ఒక వ్యక్తితోనో లేదా గుంపుతోనో పక్షపాతముగా వ్యవహరించము, కానీ మనకు భేదాభిప్రాయములు గలవారిని మనము కఠినముగా విమర్శిస్తాము.

తరువాత, యాకోబు పట్టుకోవడానికి కష్టమైన ఒక బంతిని (నకెల్‌బాల్‌ను) మనకు విసురుచున్నాడు: "ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞ విషయములో తప్పి పోయినయెడల ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును" (2:10). "ఎందుకు ఎక్కువ పక్షపాతమును ప్రదర్శించాలి?" అనే ప్రశ్నను యాకోబు ఎదురుచూచినట్టు కనపడుచున్నది. దేవుని నియమమును అతిక్రమించు ఏ పాపమైనను దేవునితో గల సహవాసమును తెంచునని యాకోబు చూపతలచినాడు. నేను దేవుని యొక్క ఆజ్ఞలన్నింటిని పాటించా కానీ ఇష్టపూర్వకముగా ఒకదానిని తిరస్కరించినట్టయితే నేను దేవునితో గల సంబంధాన్ని తెంచుకున్నవాడను. మన పాఠ్యభాగమందు దాని యొక్క అర్థమేమనగా, నల్లవారిని, తెల్లవారిని, మెక్సికన్‌లను, రష్యన్‌లను, ఆగ్లీస్, ఓకిస్ మొదలగువారిని వారు నల్లవారని, తెల్లవారని, మెక్సికన్‌లని, రష్యన్‌లని, ఆగ్లీస్‌లని, ఓకీస్‌లని వారి యెడల నేను అయిష్టతను చూపిన వాడనైతే నేను నా ఆత్మను అపాయములో పెట్టుకొన్నవాడనౌతాను. హత్య మరియు వ్యభిచారమును గూర్చి యాకోబు ఎత్తిచూపిన విశేషమైన మాటలు (11 వచనం) పక్షపాతము యొక్క తీవ్రతను చూపుటకు ఉద్దేశించబడినవి. సాధారణముగా మనము వాటిని గొప్ప పాపాలుగా పరిగణిస్తాము, కానీ పక్షపాతమును చూపుట కూడ అంతే సమానమైన పాపముగా మనము చూడాలని యాకోబు కోరుకొనుచున్నాడు.

స్పష్టముగా, మనము "రాజ శాసనమును" అధిగమించితే దేవునిని సంతోషపెట్టలేము. మన మాటలను, క్రియలను, మన వైఖరిని, దేవుడు తీర్పుతీర్చువాడైయున్నందున, మన యెడల దేవుడు సంతోషపడే విధంగా మనము జీవించవలసియున్నాము. 13వ వచనములో కొండ మీద యేసు ప్రసంగంలోని మాటలను యాకోబు ప్రతిధ్వనించుచున్నాడు: కనికరము గలవారు ధన్యులు వారు కనికరము పొందుదురు. మనలో కొందరు ఏమైయున్నప్పటికిని కనికరము గలవారమై ఉండవలెను. దేవుడు కనికరము కొరకు కనిపెట్టుకొనియున్నాడు, ప్రజల యెడల మన వైఖరిని మార్చుకొన అవసరమున్నది.

## ముగింపు

ఇతరుల యెడల మనం ఎలా ప్రవర్తించాలని దేవుడు కోరుకొనుచున్నాడో ఆ విధంగా మనము ఇతరుల యెడల వ్యవహరించడానికి మన విశ్వాసము నడిపించును. ఇది దేవునికి ప్రాముఖ్యమైనది గనుక మనకు ప్రాముఖ్యమైనదిగా ఉండవలెను.